# కొత్త ఆశలతో ఉగాదికి స్వాగతం

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు



2 లో

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
బుధవారం 22, మార్చి, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

- క్రీడా మైదానాలు లేకుండానే కేవలం బోర్డులు ఏర్పాటు చేసి మమ అనిపిస్తున్న అధికారులు
- పనులు చేశామని ఉన్నత స్థాయి అధికారులకు చూపించడం కోసమే ఈ పతంగమంతా అని స్థానికులు ఆరోపణ
- ఇలా అయితే గ్రామాలలో మౌలిక వసతులు కల్పన జరిగేనా అని సందేహాలు




2 లో

## క్రీడా మైదానం బోర్డులు ఉన్నాయి సరే..

# మరి క్రీడా మైదానాలు ఎక్కడ ?




**కెరటం న్యూస్ మార్చి 20 దుమ్ముగూడెం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలలో గ్రామాలలో మౌలిక వసతులు కల్పన కోసం అనేక పథకాలు ద్వారా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతూ ఉండగా అక్కడక్కడ కొన్ని గ్రామాలలో మాత్రం గ్రామపంచాయతీలు సంబంధిత అధికారులు మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టకుండానే కేవలం బోర్డులను ఏర్పాటు చేసి మమ అనిపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి కల్పించేందుకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోగల గ్రామాలలో ఒక పల్లె ప్రకృతి వనం , వైకుంఠధమం , క్రీడా మైదానం, త్రాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ

## పార్లమెంట్ ఫస్ట్ ఫ్లోర్ ఎక్కి బ్యానర్లు నినాదాలతో..

# హోరెత్తించిన ఎంపీలు



2 లో

- ఎంపీల ఆందోళనతో ఆసక్తికర చర్చ
- పార్లమెంట్ లో వాయిదాల పర్వం
- అదానీ అంశంపై జేపీసీకి బీఆర్ఎస్ డిమాండ్
- మోదీ నోరు విప్పాలి : నామ నాగేశ్వరరావు డిమాండ్
- కావాలనే పార్లమెంట్ లో వాయిదాల పర్వం
- ప్రజలు గమనిస్తున్నారు... కేంద్రానికి గుణపాఠం ఖాయం
- లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు





3లో

## సిపిఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- 23 న సాయంత్రం 4 గంటలకు గాంధీ చౌక్ లో భారీ బహిరంగసభ
- పాల్గొననున్న రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, మరియు యాత్ర బృందం
- సభను జయప్రదంకై విస్తృత ఏర్పాట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

## నిర్మాణం పూర్తికాక ముందే వర్షం దాటికి భారీగా కోతకి గురైన..

# ములకపాడు టు కొత్తపల్లి రోడ్డు సైడు బరమ్స్

### రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి



2 లో

**కెరటం న్యూస్ మార్చి 20 దుమ్ముగూడెం :**

రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 20 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ములకపాడు టు కొత్తపల్లి బి టి బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఓపక్క కొనసాగుతుండగానే మరోపక్క శుక్ర శనివారలో కులిసిన ఓ మోస్తరు వర్షానికి ఈ రోడ్డుకు సంబంధించిన సైడ్ బరన్స్ వరద నీటితో తీవ్రస్థాయిలో కోతకు గురై మట్టి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి గతంలో సింగిల్ రోడ్డు గా ఉన్న ఈ రోడ్డుని ఇటీవలే ప్రభుత్వం డబుల్ రోడ్డు గా మారుస్తూ దానికి సంబంధించిన నిధులు మంజూరు చేసింది గుత్తేదారు సంబంధించిన పనులు ప్రారంభించి రోడ్డును వెడల్పు చేస్తూ రోడ్డు కొలతల ప్రకారంగా ప్రోక్లైన్లతో సైడ్ బరమ్స్ రోడ్డు పక్కనే గల మట్టితో నిర్మించారు రోడ్డు పటిష్టత కోసం రోలరింగ్ కూడా చేశారు ఈ రోడ్డుకు సంబంధించి ప్రస్తుతం ఆర్లగూడెం గ్రామం వరకు రోడ్డుపై చిప్స్ నింపి రోలరింగ్ చేసి రోడ్డును పటిష్టపరిచారు మరోపక్క ములకపాడు సెంటర్ నుండి బీటీ రోడ్డు నిర్మాణం కూడా జరుగుతుంది ఈ క్రమంలో శుక్రవారం శనివారం తుఫాను ప్రభావంతో మండలంలో ఓ మోస్తారు వర్షం కురిసి రోడ్డుకి ఇరువైపుల గల కాలువల ద్వారా వరద నీరు ప్రవహించడంతో మహాదేవపురం చిన్నార్ల గూడెం ఆర్లగూడెం గ్రామాల సమీపంలో ప్రధానంగా పల్లపు ప్రాంతాలలో ఈ రోడ్డుకి ఇరువైపులా మట్టితో ఏర్పాటు చేసిన సైడ్ బరమ్స్ చాలాచోట్ల కోతకు గురై మట్టి కొట్టుకుపోయి రోడ్డు అక్కడక్కడ కుంగిపోగా చాలాచోట్ల

## క్రీడా మైదానం బోర్డులు ఇక్కడ ఉన్నాయి సరే

## మరి క్రీడా మైదానాలు ఎక్కడ ?

ఉపాధి పథకం ద్వారా గ్రామపంచాయతీలలో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందగా సంబంధిత శాఖల అధికారులు అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంతో చేపడుతూ వస్తున్నారు ఈ క్రమంలో దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన ప్రముఖ దేవాలయం కలిగిన పర్ణశాల గ్రామపంచాయతీకి గ్రామానికి ఒకటి చొప్పున మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఏడు గ్రామాలకు 7 క్రీడ మైదానాలు మంజూరి అయ్యాయి ఒక్కో క్రీడా మైదానం నిర్మాణం కొరకు రూ 4.5 లక్షలు నిధులు కేటాయించారు ఇంతవరకు బాగానే ఉన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ లక్ష్యంతో గ్రామాలలో మౌలిక వసతులు కల్పన చేపడుతున్న అభివృద్ధి పనులలోనే అధికారుల గ్రామపంచాయతీ పాలకమడలి చిత్తశుద్ధి లోపంతో అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి పర్ణశాల గ్రామపంచాయతీలో ప్రభుత్వ కాలి స్థలాలను గుర్తించి ప్రతి గ్రామానికి ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేయవలసి ఉండగా దీనికి భిన్నంగా గ్రామపంచాయతీ పాలకమండలి, కార్యదర్శి సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ అధికారులు మాత్రం క్రీడా మైదానాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించకపోగా కాళీ మైదానాలు ఎక్కడ కనబడితే అక్కడ ఇది క్రీడా మైదానం అని తెలియజెప్పేలా బోర్డులను ఏర్పాటు చేసి ఇంతకన్నా మేము చేసేది ఏమీ లేదంటూ ఇంతటితో మా పని అయిపోయింది రా బాబు అనుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు పర్ణశాల గ్రామపంచాయతీలో సీతానగరం గ్రామశివారులో క్రీడా మైదానం కోసం ప్రభుత్వ భూమిని దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు గుర్తించి పర్ణశాల గ్రామపంచాయతీకి అప్పజెప్పడంతో గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆ మైదానంలో గ్రావలు మట్టితో కొంత చదును చేసి ఫెన్సింగ్ వేసి క్రీడా మైదానం అనే బోర్డును కూడా ఏర్పాటు చేశారు ఈ లోగా ఈ స్థలం మాదని స్థానికులు కొందరు అడ్డు తగలడంతో ఆ పనులు కాస్త అర్ధాంతరంగా నిలిచిపోయి ఆ స్థలంలో ప్రస్తుతం చిన్న చిన్న గుడిసెలు వెలిశాయి దీంతో ఆ పని కాస్తా ఆగిపోగా గ్రామపంచాయతీ అధికారులు గోవిందాపురం గ్రామంలో దాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన గోడం వద్ద గల కాళీ మైదానంలో క్రీడా మైదానం బోర్డు ఏర్పాటు చేసి ఇదే క్రీడా మైదానమని గ్రామపంచాయతీ ప్రజలకు జిల్లా ఉన్నతాధికారులకు నమ్మించే ప్రయత్నం చేద్దాము అనుకోగా అప్రమత్తంగా ఉన్న గోవిందాపురం గ్రామస్తులు కొనుగోలు కేంద్రం గోడం కోసం ఏర్పాటుచేసిన ఈ కాలి స్థలంలో రైతులు ధాన్యం నిల్వ చేసుకోవడం ఆరబెట్టుకోవడం వంటి పనులు చేస్తారని ఈ కాళీ మైదానం వద్ద ఎట్టి పరిస్థితిలో క్రీడా మైదానం బోర్డు ఏర్పాటు గాని మైదానం ఏర్పాటు గాని ఒప్పుకోమంటూ గ్రామస్తులు తిరగబడడంతో అక్కడ ఆ పనిని విరమించుకున్న అధికారులు ఆ బోర్డును కాస్త పర్ణశాల కాలనీ వద్దగల పశు వైద్యశాల ఆరోగ్య ఉప కేంద్రం ఆధీనంలో గల కాళీ మైదానంలోకి తరలించి మళ్లీ ఈ బోర్డుని ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు దీంతో ఆ శాఖ అధికారులు అడ్డు చెప్పడంతో పసు వైద్య ఆరోగ్య ఉపకేంద్రం మైదానంలో వేద్దామనుకున్న క్రీడా మైదానం బోర్డుని కాస్త అదే పశు వైద్య ఆరోగ్య ఉపకేంద్రం ప్రహరి గోడ బయట ఏర్పాటుచేసి మమ అనిపించారు ఇంతటితో ఈ మమ కార్యక్రమం ఆగలేదు పర్ణశాల గ్రామంలో గల జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు ఆ పాఠశాలకు చెందిన చిన్న మైదానం ఉండగా అక్కడ కూడా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోర్డుని ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు అక్కడ కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇది పాఠశాలకు సంబంధించిన క్రీడా మైదానమని ఇక్కడ గ్రామపంచాయతీ క్రీడా మైదానం బోర్డుని ఏర్పాటు చేయడం కుదరదని వెంటనే బోర్డుని తొలగించాలని తెలపడంతో చేసేదిలేక పాఠశాల ప్రహరీ లోపల ఉన్న బోర్డుని కాస్త పాఠశాల తూర్పు ప్రవేశ ద్వారం వద్ద క్రీడా మైదానం బోర్డుని ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు గ్రామాలలో చేపట్టి మౌలిక వసతుల ఏర్పాట్ల పై భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహిస్తూ ఈ అభివృద్ధి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై గ్రామ పంచాయతీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడ కపోతుండక పోవడంతో కనీసం మైదానాల లేకపోయినా బోర్డులైన ఇలా ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ , జిల్లా ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురి కాకుండా తప్పించుకునేందుకు అధికారులు లేనిది ఉన్నట్టుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు స్థానిక ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి ఈ అభివృద్ధి పనులపై నిత్యం పర్యవేక్షణలు చేస్తూ మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షలు నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారులు కూడా ఇంకా జరుగుతున్న ఈ పద్ధతి తప్పు అని గ్రామ పంచాయతీ పాలకవర్గానికి కార్యదర్శులకు చెప్పకపోవడం చూస్తుంటే ఇదంతా మండల స్థాయి అధికారులకు తెలిసి జరుగుతుందని అనుమానాలు కలుగుతున్నాయి ఇలా ఉండగా కేవలం బోర్డులకే పరిమితమయ్యారా లేక క్రీడా మైదానాలు ఏర్పాటు చేసినట్లు గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వచ్చే బిల్లులు కాజేశారా అనే అనుమానాలు కూడా స్థానిక ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి ప్రస్తుతం పాఠశాల గ్రామపంచాయతీలో క్రీడా మైదానాల ఏర్పాటు పరిస్థితి దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న చందంగా అసలే గ్రామ పంచాయతీలకు నిధులు అంతంతా మాత్రంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నేపథ్యంలో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించగా ఆ నిధులతో చేపట్టే పనులు ఇలా బోర్డులకు పరిమితం అవుతుండడంతో ఇంకా గ్రామాలలో మౌలిక వసతులు కల్పన పూర్తిస్థాయిలో జరిగేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి క్రీడా మైదానాలు లేని ఈ బోర్డులు ఏర్పాటు వ్యవహారంపై దాంతోపాటు క్రీడా మైదానాలు ఏర్పాటు కోసం నిధులు దుర్వినియోగం అయ్యేయా లేదా అన్న విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి క్రీడా మైదానాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పర్ణశాల గ్రామపంచాయతీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఈ విషయంపై పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఎంపీడీవో గారి మౌఖిక ఆదేశాల మేరకే ఈ కాలి స్థలాలలో క్రీడా మైదానం బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఈ క్రీడా మైదానాల బోర్డులు ఏర్పాటు కి సంబంధించి పర్ణశాల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూలు ప్రధానోపాధ్యాయురాలు నుండి గాని పశు వైద్యశాల ఉప ఆరోగ్య కేంద్రం అధికారుల నుండి గాని లిఖితపూర్వకంగా ఎటువంటి హామీ వారు ఇవ్వలేదని ఆయన తెలిపారు క్రీడా మైదానాల బోర్డులు ఏర్పాటుకు సంబంధించి నిధులు ఇంకా డ్రా చేయలేదని కార్యదర్శి తెలిపారు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో సుకన్యని వివరణ కోరగా ఎక్కడ ప్రభుత్వ కాలి స్థలాలు ఉన్నా క్రీడా మైదానాలకి ఉపయోగించుకోవాలని కలెక్టర్ గారి ఆదేశాలు ఇచ్చిన మేరకే పర్ణశాల జిల్లా పరిషత్తు పాఠశాల ఖాళీ స్థలం వద్ద పర్ణశాల పశు వైద్యశాల ఉప ఆరోగ్య కేంద్రం ఖాళీ స్థలం వద్ద క్రీడా మైదానం బోర్డులు ఏర్పాటు చేసినట్టు ఈ కాలి స్థలాలలో పిల్లలు వ్యాయామం చేసుకునేందుకు వీలుగా వాలీబాల్ ఆట ఆడుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆమె తెలిపారు ప్రస్తుతం క్రీడా మైదానాల వద్ద ఎటువంటి పనులు చేపట్టనందున గ్రామీణామి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు ఖర్చు చేయలేదని ఆ అధికారిని తెలిపారు

# పార్లమెంట్ ఫస్ట్ ఫ్లోర్ ఎక్కి బ్యానర్లు, నినాదాలతో హోరెత్తించిన ఎంపీలు

**న్యూఢిల్లీ, మార్చి 21 : కెరటం న్యూస్**

అదానీ అంశంపై బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు పార్లమెంట్ లో కేంద్రంపై మరింత పట్టు బిగిస్తున్నారు. పట్టిన ఉడుం పట్టుతో దృఢ సంకల్పంతో మరింత ముందుకు సాగుతున్నారు. మోడీ దిగోచ్చి, వాస్తవాలు ప్రజల ముందుంచేంత వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలనే లక్ష్యంతో కార్యోన్ముఖులై ఢిల్లీ కేంద్రంగా సత్తా చాటుతున్నారు. మంగళవారం కూడా అదానీ అంశంపై ఎంపీల విభిన్న ఆందోళనతో పార్లమెంట్ హోరెత్తింది. అదానీ – హిడెన్ బర్గ్ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలి....అదానీని అరెస్ట్ చేయాలి... ప్రధాని మోదీ నోరు తెరిచి వాస్తవాలు ప్రజలముందుంచాలని డిమాండ్ చేస్తూ , బిగ్గరంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు పార్లమెంట్ బిల్డింగ్ లోని ఫస్ట్ ఫ్లోర్ పైకి ఎక్కి ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రోజు వారీ ఆందోళనకు భిన్నంగా ఎంపీలు మంగళవారం పార్లమెంట్ భవన్ లోనే ఆందోళనకు దిగడం సర్వత్రా చర్చనీయమైంది. ఉదయం సభ వాయిదా పడగానే బీఆర్ఎస్ , విపక్షాల ఎంపీలు పార్లమెంట్ భవనంలోని ఫస్ట్ ఫ్లోర్ కు చేరుకుని, నినాదాలున్న ఫ్లెక్షీ బ్యానర్ తో ప్రత్యేకంగా ఆందోళన చేయడం దేశ ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేసింది. పార్లమెంట్ చరిత్రలో ఈ తరహాలో ఎంపీలు ఆందోళనకు దిగడం చాలా అరుదంటున్నారు. ఈ సందర్భంగా లోక్ సభ లో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రధాని మోడీ మోనాన్ని వీడాలని కోరారు. తక్షణమే అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసి, పార్లమెంట్లో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై దేశ వ్యాప్తంగా ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని భావిస్తున్నారని, కేంద్రం నోరు మెదపకపోవడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏమీ లేకపోతే పార్లమెంట్ లో ఎందుకు చర్చ జరపకుండా పారిపోతున్నారని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. బాధ్యత గల ప్రతిపక్షం కనుకనే బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తోందని తెలిపారు. కేంద్రం మొండికేస్తే మరింత రాటుతేలుతామని స్పష్టం చేశారు. సభలను కావాలనే వాయిదా వేసుకుంటూ పోతూ కేంద్రం అదానీకి అంటకాగుతుందని, ప్రజలు గమనిస్తున్నారని , మోదీ దిగిరాకపోతే సరైన సమయంలో సరైన గుణపాఠం నేర్పడం ఖాయమని నామ పేర్కొన్నారు. అదానీ అంశంపై చర్చించకుండా సభలను కావాలనే వాయిదా వేస్తూ విలువైన సమయాన్ని, ప్రజా ధనాన్ని కేంద్రం వృధా చేస్తుందని నామ అన్నారు.

## వర్షం దాటికి భారీగా కోతకి గురైన..

## ములకపాడు టు కొత్తపల్లి రోడ్డు సైడు బరమ్స్

సైడు బరమ్స్ ల వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి చిన్న వర్షానికి ఈ స్థాయిలో రోడ్లు దెబ్బతింటే వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా వచ్చే వర్షాలకు ఈ రోడ్డు పరిస్థితి ఇంకా ఎలా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు ప్రధానంగా చిన్న ఆర్లగూడెం పెద్ద ఆర్లగూడెం మధ్య వైకుంఠధామం నుండి ఇటీవల వెడల్పు చేసిన బ్రిడ్జి వరకు ఆ ప్రాంతమంతా భూమి ఛాయలు మట్టి అంత పటిష్టంగా ఉండదని సౌడు నెల స్వభావం కలిగి ఉంటుందని సంబంధిత కాంట్రాక్టర్ అదే మట్టిని ప్రోక్లైన్లతో తవ్వి సైడ్ బరంస్ కి ఉపయోగించడంతో పటిష్టత లేని ఆ మట్టి ఈ చిన్న వర్షాలతో వచ్చిన వరదతోనే కోతకు గురై రోడ్డు ధ్వంసం అయిందని భూమి ఛాయలు పటిష్టత లేని ఈ ప్రాంతంలో రోడ్డుకి ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్ వాల్స్ నిర్మించాలని దీంతోపాటు వరద నీరుకి రోడ్డు కోతకు గురవకుండా ప్రత్యేక సిసి డ్రైన్ ను నిర్మించి వరద నీరు సమీప వాగులో కలిసే విధంగా చూడాలని లేనిపక్షంలో ఈ రోడ్డు ఈ ప్రాంతంలో మూనాళ్ళ ముచ్చటగానే మిగులుతుందని స్థానికులు చెబుతున్నారు

దీంతోపాటు చిన్న ఆర్లగూడెం మహాదేవపురం గ్రామాల మధ్య కూడా పల్లపు ప్రాంతాలు , కల్వర్టు లు ఉన్నచోట ఈ విధంగానే రోడ్డు మట్టి కోతకు గురయ్యే పరిస్థితి ఉందని సింగిల్ రోడ్డు ని కాస్త డబల్ రోడ్డు గా నిర్మిస్తున్న అధికారులు ఇప్పుడే పటిష్టమైన చర్యలు చేపడితే

ఈ ప్రాంత ప్రజలకు కొంతకాలం వరకు ఈ రోడ్డు సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అధికారులు సంబంధిత అదనపు పనులకు అంచనాలు వేసి నిధులు విడుదల చేసి రోడ్డు నిర్మా ణ పనులను పటిష్ట%శీ%గా చేపట్టాలని ఈ ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు సైడు బరమ్స్ కోతకు గురై దెబ్బతిన్న విషయంపై వివరణ కోరేందుకు సంబంధిత ఏ ఈ డి ఈ లను ఫోన్లో మాట్లాడే ప్రయత్నం చేయగా అధికారుల ఫోన్లు అందుబాటులో లేవు

# కొత్త ఆశలతో ఉగాదికి స్వాగతం



### కష్టాలు తొలగి,కొత్త ఆశలతో జీవించాలి

### ప్రతి ఇంట షడ్రుచుల ఉగాది శుభాలు

### ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**ఖమ్మం, కెరటం న్యూస్**

శ్రీశుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఇక్కడ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే తొలి పండుగ ఉగాదిని అంతా సంతోషంగా కన్నులపండువగా జరుపుకోవాలన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పండుగను ప్రజలు అత్యంత ఉ త్సాహంతో భక్తి శ్రద్ధలతో శోభాయమానంగా జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో జీవితాల్లోని నీలినీడలు తొలిగిపోయి, సరికొత్త ఆశలతో ఉల్లాసంగా గడపాలని నామ అన్నారు. ఈ కొత్త సంవత్సరం అంతా సరికొత్త విజయాలతో సంతోషం ప్రతి ఇంట పొంగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట ఈ ఉగాది శుభాలను తీసుకొస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఉగ అంటే నక్షత్ర గమనం. ఆది అంటే మొదలు అని అర్ధం. అంటే ఈ సృష్టి, ప్రపంచ నక్షత్ర గమనం మొదలైనటువంటి మొదటి రోజే ఉగాది అని నామ పేర్కొన్నారు. పాశ్చాత్యులు జనవరి ఒకటో తేదీని కొత్త సంవత్సరంగా భావిస్తే, తెలుగు వారు మాత్రం ఉగాది రోజునే కొత్త సంవత్సరం ఆరంభంగా భావిస్తారని నామ పేర్కొన్నారు. వసంత మాసంలో వచ్చే ఈ పండుగకు ప్రకృతికి ఎంతో అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. ప్రకృతితో సమ్మిళితమైన పండుగ కాబట్టే ఆ రోజు ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ అందరూ పండుగ జరుపుకుంటారని అన్నారు. వేప పువ్వులు, మామిడికాయలు, బెల్లం,కొబ్బరి,అరటి,పండ్లు, ఉప్పు, కారం ఇలా ఆరు రుచులు తెలిసేలా షడ్రుచుల సంగమంగా ఉగాది పచ్చడి తయారు చేసి, పండుగను జరుపుకుంటారని అన్నారు. రైతులు కొత్త పంటలు ఇంటికి రావడంతో ఎంతో ఆనందంతో కొత్త జీవితానికి నాందిగా ఉగాదిని కన్నుల పండుగగా జరుపుకుంటారని అన్నారు. తెలుగు వారి లోగిళ్లలో పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహిస్తుంటారని నామ చెప్పారు.

# సిపిఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**23 న సాయంత్రం 4 గంటలకు గాంధీ చౌక్ లో భారీ బహిరంగసభ**

**పాల్గొననున్న రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, మరియు యాత్ర బృందం**

**సభను జయప్రదంకై విస్తృత ఏర్పాట్లు**

**రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**



**ఖమ్మం, కెరటం న్యూస్**

బిజెపి - మోదీ ప్రభుత్వం దేశంలో ఏక కాలంలో అనుసరిస్తున్న మతోన్మాద, కార్పోరేటీకరణ విధానాల వలన మత ఘర్షణలు, దేశ ప్రజల సంపద దోపిడీ జరుగుతుందని ఈ విధానాలను చ్చైతన్యంతో తిప్పి కొట్టాలని ప్రజలకు వివరిస్తూ జరుగుతున్న జన చ్చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం త్రీ టౌన్ కార్యాలయంలో తుశాకుల లింగయ్య అధ్యక్షతన జరిగిన టౌన్ విస్తృత సమావేశం లో నున్నా మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం బిజెపి కి లేదన్నారు. రాజ్యాంగ బద్ధ స్వతంత్ర సంస్థలను తమ అధికారం తో కీలు బొమ్మలు చేసి ఆడిస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలు ప్రశ్నించిన వారిని రాజ్యాంగ యంత్రాన్ని ఉపయోగించి తప్పుడు కేసులతో తీవ్ర అణిచివేతకు గురిచేస్తుందన్నారు. దేశ భక్తి యుత బాధ్యతతోని బిజెపి యొక్క ప్రజావ్యతిరేక విధానాలను వివరించేందుకు ఈ యాత్ర చేపట్టటం జరిగిందని ఈ సందర్భంగా 23న సాయంత్రం 4గంటలకు ఖమ్మం గాంధీ చౌక్ లో జరుగు భారీ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపి ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లా డుతూ బిజెపి కి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ సభలో రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, యాత్ర బృందం నాయకత్వం పాల్గొం టున్నారని ఈ సభలో బిజెపి వ్యతిరేక శక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, నాయకులు పత్తిపాక నాగసులోచన, యస్ కె సైదులు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, పోతురాజు జార్జి, రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, జిబి చౌదరి, పున్నయ్య, చీకటిమళ్ళ శ్రీను, అలివేలు, భూక్యా సుభద్ర, బొగ్గారపు నాగేశ్వరరావు, మద్ది శ్రీను, మండల వీరస్వామి, వెంకన్న, శ్రీశ్శైలం పాల్గొన్నారు.

**ఉమ్మడి జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ పొంగులేటి**

# ఉగాది శుభాకాంక్షలు



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాడిపంటలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరిపై దేవుని కృప ఉండాలని ఆకాంక్షించారు.

# సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ సేకరణ సర్వే పనులను అడ్డుకున్న రైతులు

**కెరటం న్యూస్ మార్చి 21 దుమ్ముగూడెం**



మండల పరిధి లక్ష్మీ నరసింహరావు పేట రెవిన్యూ లో రైతాంగానికి కనీసం సమాచారం తెలుపకుండా హద్దులు జెండాలు పాతి,సర్వే చేస్తున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ సేకరణ కోసం చేస్తున్న సర్వే పనులను. మంగళవారం ఆ ప్రాంత రైతులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా దుమ్ముగూడెం,చర్ల మండలాల సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు కొమరం దామోదర రావు,, సర్వే చేస్తున్న వారిని నిలువ రించారు.జీ.వి.ఆర్ కంపెనీ సూపర్వైజర్ శ్రీ సింహాచలం ప్రాజెక్టు ఏ.ఇ.మేడమ్ రాజేశ్వరి ఆదేశం ప్రకారం సర్వే చేస్తున్నామని రైతులకు తెలిపారు. రైతాంగానికి,కలిసి డి.పి.ఆర్. చూపించి,,పూర్తి వివరాలు రైతుల ఎదుట చెప్పాలని దామోదర రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తుష్టికామరాజు, పొడియం జానకిరావు, తెల్లం శ్రీ నివాసు,పూనెం వీర్రాజు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఈ ఈ తానాజీపై కలెక్టర్ మండిపాటు

**క్రీడా మైదానానికి ఏడాది క్రితమే భూమి కేటాయించిన ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడంపై తీవ్ర అసంతృప్తి**

**పనులు ప్రారంభించకపోవడంపై అసంబద్ధ కారణాలు చెప్పొద్దని అధికారులపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్**

**కెరటం న్యూస్ మార్చి 21 దుమ్ముగూడెం:**

క్రీడా మైదానం నిర్మాణం కోసం మీరు గాని ఇసుక రాళ్లు ఇటుక మోస్తున్నారా క్రీడా మైదానం ఏర్పాటు కోసం ఏడాది క్రితం భూమి కేటాయించి నిధులు మంజూరు చేసి మీకు ఇచ్చిన ఇంతవరకు ఏ ఒక్క పని ప్రారంభించలేదని భద్రాచలం ఐటిడిఏ ఈ తానాజీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ మండిపడ్డారు మంగళవారం ఉదయం హుటాహుటిన క్రీడా మైదానాన్ని పనులను పరిశీలించడానికి కలెక్టర్ అనుదీప్ క్రీడా మైదానం ఏర్పాటు కోసం ములకపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుకాల కేటాయించిన భూమి వద్దకు ఆయన వచ్చారు ఈ సందర్భంగా ఆయనకు క్రీడా మైదానం కోసం కేటాయించిన భూమిలో చుట్టూ వేసిన ఫెన్సింగ్ తప్ప ఇంకా ఏ అభివృద్ధి పని కనిపించలేదు దీంతో ఈ క్రీడా మైదానం నిర్మాణ పనులు అప్పగించిన ఐటీడీఏ ఈ ఈ పిలిచి ఇంతవరకు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు దీనికి సమాధానంగా ఈ అనేక కారణాలు చెప్పబోగా టెండర్ పిలిచి సంబంధిత కాంట్రాక్టర్ కి అప్పగిస్తే జరిగే పనికి మీరే ఇసుక రాయి ఇటుక .మోసి పనిచేస్తున్నట్లుగా కారణాలు చెబుతున్నారు ఏంటి అని అసంతృప్తిని వ్యక్తం చేశారు ముందుగా దుమ్ముగూడెం తహసిల్దారు చంద్రశేఖర్ ని పిలిచి భూమి కేటాయింపు విషయాన్ని సంబంధిత సర్వే నెంబర్లు మ్యాపు తదితర వివరాలను అడిగి తెలుసుకుని మ్యాపుని పరిశీలించారు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులయిన ఈ ఈ , డి ఈ లతో మాట్లాడుతూ క్రీడా మైదానంలో ఏ ఏ ఆటలకు సంబంధించిన కోట్లు వేయబోతున్నారు ఏ ఏ ప్రాంతాలలో వేయబోతున్నారు వివరంగా అడిగి తెలుసుకున్నారు క్రీడా మైదానం కోసం నిర్మించే రహదారుల ప్రాంతాన్ని పరిశీలించారు అనంతరం అధికారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మైదానం నిర్మాణం ఎంతో ప్రాధాన్యత చేపడుతున్నామని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించారని అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడకపోతే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అధికారులను హెచ్చరించారు ఇప్పటివరకు అనేక కారణాలు చెప్పి పనులు ప్రారంభించలేదని ఇప్పుడు టెండర్ పిలిచి మిగతా ప్రాసెస్ అంతా పూర్తి చేసే లోపు వర్షాలు పడతాయని దీంతో మళ్లీ మీరు పనులు చేయకుండా చేతులెత్తేస్తారని అన్నారు అధికారులు తొందరగా టెండరు పనులు పూర్తి చేసి త్వరగా నిర్మాణ పనులు చేపట్టి ప్రతి వారం క్రీడా మైదానంలో జరుగుతున్న పనులపై సమాచారం ఇవ్వకపోతే అధికారులతో ఏమీ మాట్లాడకుండా నేరుగా మీ చీఫ్ ఇంజనీర్ తోనే మాట్లాడతానని అన్నారు క్రీడ మైదానాన్ని పరిశీలించిన ఆయన మైదానంలో చుట్టూ పెద్ద పెద్ద వృక్షాలు ఆయన గమనించి పెద్ద వృక్షాలను నరకవద్దని తొలగించవద్దని వృక్షాలను నరకకుండా తొలగించకుండా ఉండేవిధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు నీటి ఏర్పాటు కోసం పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ట్యాంక్ నుండి కనెక్షన్ తీసుకొని మైదానంలో సంపు ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలని దీంతోపాటు విద్యుత్ సౌకర్యం కూడా కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు అనంతరం కాశీనగరం ఆరోగ్య ఉప కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగుల సంఖ్యను పరిశీలించారు కంటి వెలుగు కార్యక్రమం కాశీ నగరంలో జరుగుతున్న విషయాన్ని మీకు ఎవరు చెప్పారు అని కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగులను ఆయన అడుగగా ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి స్లిప్పులు ఇస్తున్నారని వారు తెలిపారు దీంతో ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పనితీరు పై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి తాసిల్దారు చంద్రశేఖర్ ఎంపీడీవో చంద్రమౌళి ఐ టి డి ఏ ఈ ఈ తానాజీ డి ఈ హరీష్ ఏఈ వెంకటేశ్వర్లు ఎంపీ ఓ ముత్యాలరావు పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా"""" రేణుకారెడ్డి ఆర్ఐలు ఆదినారాయణ లక్ష్మయ్య సర్వేయర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

# తోటపల్లి పద్మ మనుమరాల్ల అన్న ప్రసన్న వేడుకలకు హాజరైన యువజన సంఘాల నాయకులు



**ఖమ్మం, కెరటం న్యూస్**

శ్రీ చైతన్య మహిళా మండలి సంక్షేమ సంఘం అధ్యక్షురాలు తోటపల్లి పద్మ కుమారుడు ఇసాక్ పుత్రికలు ఫిజియా మరియు కేజియా ల అన్నప్రసన్న వేడుకలను ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ అన్నప్రాసన్న వేడుకలకు యువజన సంఘాల సమితి రాష్ట్ర నాయకులు జక్కుల వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు కోడిరెక్క ఉమాశంకర్, జిల్లా నాయకులు గోగుల చంద్రశేఖర్, పగడాల కళ్యాణి, జన తెలంగాణ యూత్ క్లబ్ అధ్యక్షులు కందుకూరి మహేష్ తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. తొలుత ఫాస్టర్ లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# పౌష్టికాహారం తీసుకోండి ఆరోగ్య వంతులు కండి

**: సర్పంచ్ సోడి కొండయ్య**

**కెరటం న్యూస్ మార్చి 21 దుమ్ముగూడెం**

మారాయిగూడెం సెక్టార్ పరిధి సింగారం గ్రామపంచాయతీ వైట్ నగరం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలోమంగళవారం పోషణ్ పక్షం సంబరాలు



ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగారం సర్పంచ్ సోడి కొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం అందరూ తప్పనిసరిగా తీసుకోని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు ప్రతి వ్యక్తి పరిశుభ్రత పాటించాలని చిరుధాన్యాలు ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని వివరించారు అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో మారాయిగూడెం ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అంగన్వాడీ టీచర్లు సుశీల నిర్మల అచ్చమ్మ వివో లీడర్స్ క్రిష్ణ వేణి వార్డ్ సభ్యులు జోగమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి





## కొణిజర్ల ఎస్ ఐ శంకర్ రావు

**కొణిజర్ల, కెరటం న్యూస్**

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యానికి దోహద పడతాయని కొణిజర్ల సబ్ ఇన్స్పెక్టర్ జే.శంకర్ రావు అన్నారు. కొణిజర్ల మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామంలో మంగళవారం పీకే ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథి విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... యూత్ క్రీడల్లో పాల్గొనాలని క్రీడా స్ఫూర్తిని చాటాలని యూత్ చెడు మార్గాలలో పయనించకుండా ఉండాలన్నారు. క్రీడల్లో ముందస్తు అంచనా ఉండాలన్నారు. కబడ్డీ అనేది పురాతన గ్రామీణ క్రీడ అనీ, పల్లెల్లో ప్రతీ ఒక్కరూ సంతోషంగా, కేరింతలు కొడుతూ ఆస్వాదించే క్రీడ అన్నారు. ఇంట్లో అందరూ కలిసి సంతోషంగా చూసే గేమ్ కబడ్డీ అని పేర్కొన్నారు. యువత తమ భవిష్యత్తు గురించి ఆలోచించి, ఉత్తమ మార్గంలో నడవాలనీ, చదువుతోనే సమాజంలో గొప్ప గుర్తింపు, సమాజంలో సమున్నతమైన స్థానం చదువుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగోపతి పిఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు ఊటుకూరు రంజిత్, నక్క మహేష్ పీఈటీ, డాకూరి కృష్ణ పీఈటీలు మొగపోతుల లెనిన్ పీఈటీలు నక్క కిషోర్, మొగపోతుల సతీష్, చిరంజీవి గురవయ్య, ఏసు, సుధీర్, శ్యామ్, గోపి, రవి, వెంకట్, గాంధీ, పరశురాం, శీను సిద్దు, ఇతరులు మరియు క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 8 వ డివిజన్ గోపాలపురం నందు సుడా నిధులు నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో వారితోపాటు సుడా డైరెక్టర్ దేవభక్తుని కిషోర్ బాబు,మంత్రి గారి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్,8 వ డివిజన్ నాయకులు భూక్య భాష,సురేష్,గొల్లపూడి రాంప్రసాద్, మోహన్, అశోక్, మనోజ్, వీరేందర్, అజ్మీరా వెంకన్న, బస్కి, నగర మహిళా అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, డివిజన్ యూత్, కార్యకర్తలు, మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన టిడిపి బృందం





**నన్నక కోటయ్య, కెరటం న్యూస్ చింతకాని**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఈ మధ్య కురిసిన గాలివాన వడగల్లు వాన వలన మొక్కజొన్న మొక్కజొన్న చేను పెసర మామిడి తోటల పరిశీలించడం జరిగింది. రైతులు భారీగానష్టపోయారు. వారిని ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలని డాక్టర్ రామనాథం కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పంట బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకి ఇంత నష్టం ఉండేది కాదు అని అన్నారు. పంట బీమా పథకం అమలు చేయనందున రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపోయిన రైతుల్ని ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో మల్లాది హనుమంతురావు, మధిర చింతకాని మండల అధ్యక్షులు తజుద్దీన్, బోనకల్ మండల అధ్యక్షులు రావూట్ల సత్యనారాయణ, తెలుకుంట్ల శ్రీనివాసరావు, కారణం తిరుమల రావు, గ్రామ అధ్యక్షులు తల్లూరి శేషయ్య, మండేపూడి రామకృష్ణ, మల్లాది సుధాకర్, తాళ్ళూరి శేఖర్ రావు, తాత నరేష్, శ్రీను, వీరబాబు,రామారావు, నారాయణ, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సీసీ రహదారికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4 వ డివిజన్ యుపిహెచ్ కాలనీ ప్రభుత్వ పాఠశాల దగ్గర మరియు 5 వ డివిజన్ బాలాజీ నగర్ నందు మంగళవారం సుడా నిధులు రూ.40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు నాగాండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి,4,5 డివిజన్ నాయకులు జోగుపర్తి ప్రభాకర్,శ్రీనివాస్ రెడ్డి,ఎడవల్లి బిక్షం,ఫ్రాన్సిస్,తొట్టి కొమరయ్య,కోలేటి రాధాకృష్ణ,మేకల సుగుణ రావు,సల్వాది వెంకన్న,రాఘవేంద్ర,మిదుదుల మల్లేష్,కిషన్ నాయక్,గోగుల శ్రీను, వెంకటేశ్వర్లు,సతీష్,రమేష్, సుధాకర్, మహిళా విభాగం కొడెం తార,జయమ్మ,కార్యకర్తలు,డివిజన్ యూత్ సభ్యులు, మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏ.ఈ.కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్లు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# శోభకృత్ నామ ఉగాది ఆగమనం సందర్భంగా ఉగాదికి ఆకాంక్షల ఆహ్వానం(కవిత)

నవవత్సర నవోదయమా
తెలుగు లోగిళ్లలో శుభోదయమా
చైత్రమాస తొలి ఉషోదయమా
శోభకృత్ నామ ఉగాది పర్వదినమా

ఉగాది ఉత్సాహం నగరాల్లో కనిపించదేమి
అచ్చమైన తెలుగుదనం పల్లెల్లో అగుపించదేమి
పంచెకట్టి,పైపంచెతో తాతయ్యల దర్జాలేవి
పరికిణీ ఓణీల్లో మనవరాళ్ల సౌందర్యాలేవి

ఏడాది కోసారొచ్చే చుట్టమయ్యింది ఉగాది
వొచ్చి వొరగ బెట్టే దేముంది మళ్లీ ఈ తాగాది
పెరుగుతున్న ధరలు ఆకాశంలోనే ఉండె
బీదాబిక్కి జనాల డొక్కలెండుతూనే ఉండె

శోభకృత్ నామ ఉగాది ప్రజ్వలమై రావాలి
ఆమని కోయిల అభ్యుదయ గీతం ఆలపించాలి
ప్రకృతి పులకరించి ఆకాంక్షల యిగుర్లు వేయాలి

సామాజిక చైతన్యం పూల తోటలై వికసించాలి

కవులు శ్రమజీవుల వెతలను ఆవిష్కరించాలి
సమాజ రుగ్మతలపై కవితా శరాలు సంధించాలి
షడ్రుచుల తీరు సర్వమానవ సమైక్యత వర్ధిల్లాలి
అంతరంగాన అనుభూతులు ఆవిష్కృతం కావాలి

మానవాళి లో అసూయ,ద్వేషాలు అంతరించాలి
ఆత్మీయ అనురాగాల,ఆనందాలు అంకురించాలి
ఆకాశానికి ఎక్కిన ధరలు అవని పై నిలువాలి
బ్రతుకు భారమైన బీదజనాల డొక్కలన్నీ నిండాలి

**గుండు మాధవరావు**
**ఆర్టీసీ ఉద్యోగి,ఖమ్మం డిపో**
**మొబైల్ : 7382857476**

